

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 2-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# నల్లగొండ నందనవనమే లక్ష్యం...

# యుద్ధ ప్రాతిపదికన ఎస్ఎల్బీసీ పనులు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు - రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ,ఆగస్టు1(ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం ద్వారా సాగునీరందించి,ప్రాంతాన్ని నందనవనంగా తీర్చిదిద్దడమే తన ఏకైక ధ్యేయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన నల్గొండ, తిప్పర్తి మండలాల్లో పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సమక్ష సమావేశంలో పాల్గొని,స్థానికుల అర్జీలను స్వీకరించి సమస్యలను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా పజ్జూరు–ఎర్రగండ్లగూడెం నడుమ రూ.30 కోట్ల వ్యయంతో 132 కెవి సబ్ స్టేషన్,పజ్జూరుకు 8 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల 10 గ్రామాల్లో విద్యుత్ కాంతులు విరబూయడమే కాకుండా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఉద్ఘాటించారు. తక్షణ నివారణ చర్యల్లో భాగంగా మరో రూ.3 కోట్ల అంచనా వ్యయంతో అదనపు సబ్ స్టేషన్,ఎర్రగడ్డల గూడెంలో సిసి రోడ్లు,మురుగునీటి పారుదల వ్యవస్థ కోసం రూ20 లక్షలు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు.సొంత ఇల్లు లేని నిరుపేదలందరికీ ప్రాధాన్యత క్రమంలో

మిగతా 4లో...



## సంత్ రవిదాస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

2 లో..

- సమరసతా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేయాలి అంకూరి నర్సింహా



## దేవరకొండ రోడ్డులో భారీగా ఆక్రమణల తొలగింపు

- ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసమే.. ఆక్రమిస్తే చర్యలు తప్పవు
- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. వంశీకృష్ణ

2 లో..

**నల్గొండ ఆగస్టు 1, (ప్రజా జ్యోతి ):** నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, పాదచారుల భద్రత లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. వంశీకృష్ణ ఆదేశాల మేరకు దేవరకొండ రోడ్డులో ప్రత్యేక ఆక్రమణల తొలగింపు డ్రైవ్ నిర్వహించారు. డీఈఓ కార్యాలయం నుంచి దుప్పలపల్లి రోడ్డు వరకు సుమారు 46 ఆక్రమణలను



## గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం




**చండూరు, ఆగస్టు, 01 (ప్రజాజ్యోతి):**
ప్రతినెల 35 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 32 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ కొండమీది లవ కుమార్ హాజరై, వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవత్వానికి చేసే సేవ చాలా గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు విస్తృతం కావాలని ఆకాంక్షించారు. 32 నెలలుగా ప్రతినెల 1వ తేదీన ఇంత మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించడం అనేది అమోఘమైన విషయమని కొనియాడారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లైన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ కోశాధికారి రాపోలు జగదీశ్వర్, ఎంజెఎఫ్ కొత్తపాటి సతీష్, సంగు జానయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, పర్వనబోయిన రాజీవ్, సుర్గి శ్రీకాంత్, రాపోలు సాక్షిత్, చెరువెల్లి అభినవ్ కశ్యప్, దొంతరబోయిన శివ, చాద అజయ్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జానీ, బుషిపాక యాదగిరి, బోడ సాయిరాం, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జయ స్కూల్ విద్యార్థి ఎంపిక

**-విద్యార్థికి అభినందనలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపల్ వేణు**

**హుజూర్ నగర్ ఆగస్ట్ 01 (ప్రజా జ్యోతి):**
జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన అథ్లెటిక్ షార్ట్ ఫుట్ విభాగంలో హుజూర్ నగర్ జయ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న బి. గౌతమ్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందాడు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా అడిషనల్ అసిస్టెంట్ వారి అధ్యక్షతన పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్స్ జిల్లా పరిషత్ జయ వేణుగోపాల్, పాఠశాలల ప్రిన్సిపల్స్ చిలువేరు వేణు, బింగి జ్యోతి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు.




# దేవరకొండ రోడ్డులో భారీగా ఆక్రమణల తొలగింపు

**-ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసమే.. ఆక్రమిస్తే చర్యలు తప్పవు**
**-మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. వంశీకృష్ణ**






**నల్గొండ ఆగస్టు 1, (ప్రజా జ్యోతి ):**
నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, పాదచారుల భద్రత లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. వంశీకృష్ణ ఆదేశాల మేరకు దేవరకొండ రోడ్డులో ప్రత్యేక ఆక్రమణల తొలగింపు డ్రైవ్ నిర్వహించారు. డీఈఓ కార్యాలయం నుంచి దుప్పలపల్లి రోడ్డు వరకు సుమారు 46 ఆక్రమణలను తొలగించి, మూడు ప్రధాన జంక్షన్లను పూర్తిగా క్లియర్ చేశారు. ఫుట్‌పాత్‌లు పూర్తిగా పాదచారుల కోసమేనని, షెడ్లు, ఫ్లెక్సీలు, సైన్‌బోర్డులు, డబ్బా బంకులు, వస్తువుల ప్రదర్శనలను రహదారులు, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. ఇలా మరోసారి ఆక్రమణలు కొనసాగితే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లు నగరంలోని ఇతర ప్రధాన రహదారుల్లోనూ నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# సంత్ రవిదాస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

**- సమరసతా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేయాలి అంకూరి నర్సింహా**

**మల్లేపల్లి, ఆగస్టు01(ప్రజాజ్యోతి):**
సంత్ రవిదాస్ 650వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన 'సమరసతా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన జిల్లా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారణాసిలోని సంత్ రవిదాస్ సంచరించిన పవిత్ర ప్రదేశాల నుంచి సేకరించిన మట్టితో రూపొందించిన కలశాన్ని తెలంగాణకు తీసుకొచ్చామని, ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన కలశయాత్ర ప్రతి జిల్లా, మండలానికి చేరుతుందని తెలిపారు. జూలై 29 నుంచి 2027 ఫిబ్రవరి 4 వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. సమాజంలో సామాజిక సమరసతను పెంపొందించడం, సంత్ రవిదాస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, గ్రామస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ అభియాన్ లక్ష్యమన్నారు. జిల్లా వ్యాప్తంగా చిత్రపటాలకు నివాళులు, దీప ప్రజ్వలన, సమరసతా ప్రతిజ్ఞ, అవగాహన, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బీజేపీ నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు నాగిళ్ల ఆంజనేయులు, కందుకూరు సర్పంచ్ బర్పటి కొండల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరదాసు చంద్రేశ్వర్, సీనియర్ నాయకులు రెడ్డి శంకర్, దేవరకొండ మండల ఉపాధ్యక్షులు అంకూరి గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులు, కుంటలు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయి

**-ఆక్రమణలను అడ్డుకుని చెరువులను పరిరక్షించాలి సీపీఎం**

**కేతేపల్లి, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):**
కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలోని 131 సర్వే నంబర్‌లో ఉన్న నల్లకుంట చెరువును సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ.. సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నల్లకుంట చెరువు నైజాం కాలంలో గ్రామ ప్రజల మంచినీటి అవసరాల కోసం నిర్మించారని తెలిపారు. చెరువులో నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరిగి గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం మెరుగుపడుతుందని, అయితే చెరువు క్రమంగా ఆక్రమణలకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాట్లాడుతూ.. ఐబీ అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వంతో మండలంలోని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి చెరువుకు ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని, ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన మట్టిని తొలగించి చెరువులను పూర్వస్థితికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇనుపాముల నల్లకుంటతో పాటు కేతేపల్లి మండల కేంద్రంలోని నిమ్మలమ్మ చెరువు ఆక్రమణలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. చెరువులు, కుంటలు కనుమరుగైతే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని చెరువులను కాపాడాలని సీపీఎం డిమాండ్ చేసింది. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వంగూరు వెంకన్న, ఆదిమల్ల నాగయ్య, రైతు సంఘం మండల నాయకులు మన్యం మల్లయ్య, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.



## తాడోజు అంజమ్మ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం





నార్కట్ పల్లి, ఆగస్టు1( ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తాడోజు అంజి మాతృమూర్తి తాడోజు అంజమ్మ అకాల మరణంతో మృతి చెందగా ఆమె పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, మరియు సీనియర్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అందజేసిన వారిలో సర్పంచ్ ఎల్లెందుల కిట్టు, వడ్డె భూపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత చైతన్య మహాసభను జయప్రదం చేయండి



రామన్నపేట ఆగస్టు 01( ప్రజా జ్యోతి): ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డులోని పద్మశాలి భవన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి చేనేత మహాసభను జయప్రదం చేయాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపురం గ్రామంలో చేనేత చైతన్య మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో 17 మంది పద్మశాలి మున్సిపల్ చైర్మన్ లను, కౌన్సిలర్లు కార్పొరేటర్లకు, నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సత్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కమలాకర్, మేయర్ కొనగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్, దూలం వెంకటరమణ, రాజ్యసభ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, రిటైర్డ్ ఐఏఎస్ పి చిరంజీవిలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని వారు తెలిపారు. పద్మశాలి ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు, వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, బడుగు రమేష్, సిల్క్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మహేశ్వరం అశోక్, చేనేత నాయకులు కైరం కొండ నందు, కొంగరి నరసింహ, గంజి అశోక్, చిందం ఉమాకాంతం, తదితరులు ఉన్నారు.ద

## నూరు శాతం సర్ ప్రక్రియ పూర్తిచేసిన దిలావర్పూర్ సర్పంచ్



మిర్యాలగూడ, ఆగస్టు 01,( ప్రజాజ్యోతి ): ప్రభుత్వం విధించిన గడువులోపే నూరు శాతం సర్ ప్రక్రియ పూర్తి చేసి ఆదర్శంగా నిలిచాడు దామరచర్ల మండలంలోని దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ బెజ్జం సైదులు (సాయి). గ్రామంలో ఇల్లులు తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడంతోపాటు, సర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ బిఎల్ఓ లతో కలిసి నిరంతరం పర్యవేక్షించి నూరు శాతం ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. బిఎల్వోల సహకారంతోటే అనుకున్న సమయానికి నూరు శాతం పూర్తి చేశామని సర్పంచ్ బెజ్జం సాయి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నేత కుమార్తెను పరామర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



పాలకవీడు, ఆగస్టు 1(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పాలకవీడు మాజీ జెడ్పీటీసీ మాలోత్ మోతిలాల్ నాయక్ కుమార్తె ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాలోత్ శిల్ప ను రాష్ట్ర నీటిపారుదల,, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులను కలిసిన మంత్రి ఉత్తమ్ ఆమె ఆరోగ్య పరిస్థితిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిల్ప త్వరగా కోలుకోవాలని, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మోతిలాల్ నాయక్ కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, చలసాని రాజీవ్, శూన్యపాడ్ సర్పంచ్ నీమా నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వ్యక్తిగత వాహనాల పార్కింగ్‌ను నిలిపివేయాలి

### -గిరిజనశక్తి రాష్ట్ర నాయకులు కెలవత్ మధునాయక్



పాలకవీడు, ఆగస్టు 1(ప్రజా జ్యోతి ): సూర్యపేట జిల్లా పాలక వీడు మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలను వ్యక్తిగత వాహనాల పార్కింగ్‌కు ఉపయోగిస్తున్నారని గిరిజనశక్తి రాష్ట్ర నాయకులు కెలవత్ మధునాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆయన ఎంఈఓ కాటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల విద్య, క్రీడలు, ఇతర కార్యక్రమాలకే ఉపయోగించాల్సిందని, పార్కింగ్ వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. పాఠశాల ఆవరణలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం సరికాదని వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల భద్రత క్రమశిక్షణ దృష్ట్యా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## కరివిరాల మోడల్ స్కూల్‌కు విశేష స్పందన

### 2026--27 విద్యా సంవత్సరంలో 153 మంది విద్యార్థులకు అడ్మిషన్లు



నడిగూడెం, ఆగస్టు01, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌కు 2026--27 విద్యా సంవత్సరంలో విశేష స్పందన లభించింది. ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో 153 మంది నూతన విద్యార్థులు అడ్మిషన్లు పొందడం పాఠశాల అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది. పాఠశాలలో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల అంకితభావం కారణంగా తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తమ పిల్లలను కరివిరాల మోడల్ స్కూల్‌లో చేర్పించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా అడ్మిషన్ల పెరుగుదలకు సహకరించిన మండల విద్యాధికారి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజల సహకారం కొనసాగి, కరివిరాల మోడల్ స్కూల్ మరిన్ని విద్యా విజయాలు సాధిస్తూ మండలంలో ఆదర్శ విద్యాసంస్థగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## భావోద్వేగాల నడుమ పదవీ విరమణ వేడుకలు




మిర్యాలగూడ, ఆగస్టు 01,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ బి ఐ ప్రధాన బ్రాంచ్ లో శనివారం 44 ఏళ్లుగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన కోమరాజు బుచ్చయ్య కు భావోద్వేగాల నడుమ సహచర సిబ్బంది ఘనంగా ఉద్యోగ విరమణ వేడుకలునిర్వహించారు. 1982 లో అప్పటి ఎస్బిహెచ్ లో తాత్కాలిక సబ్ స్టాఫ్ గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన బుచ్చయ్య 1992లో శాశ్వత ఉద్యోగిగా పదోన్నతి పొందారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ఎద్దుమైలారం శాఖ, నల్గొండ జిల్లా వజీ రాబాద్ తదితర బ్రాంచ్లో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావం తో, అందరితో కుటుంబ సభ్యుడిలా కలిసిపోయి పనిచేసే మనస్తత్వం ఉన్న బుచ్చయ్య తన శేష జీవితాన్ని సామాజిక సేవ కు వినియోగించాలని కోరారు. అనంతరం ఆయనను కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఓబా వరప్రసాద్, సిపిసి మేనేజర్ రాములు నాయక్, ఇతర సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి



**అడ్డగూడూరు ఆగస్టు 1( ప్రజా జ్యోతి ):** తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండాల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 18 తారీకు ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం, ఏర్పాటు చేయకపోతే, అట్లాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని దళిత బహుజన సంఘాలతో పాటు 5000 మంది గౌడ్ యువకులతో పెద్ద ఎత్తున, ఏదైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు దగ్గర పెద్ద ఎత్తున తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం తెలంగాణ గౌడ యువజన సంఘం తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం, తెలంగాణ గౌడ ఎంప్లాయిస్, తెలంగాణ గౌడ లాయర్స్, గౌడ మహిళా సంఘం,పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండాల మల్లేష్ గౌడ్ హెచ్చరించారు వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి 18వ తారీకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి అక్కడనే రాష్ట్ర ప్రభుత్వం జయంతి ఉత్సవాలను జరపాలని ఆయన డిమాండ్ చేశారు ఏదైతే గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు కల్లు గీత వృత్తిదారులకు, గౌడ యువతకు, పెండింగ్ ఎక్స్రేషియాలు కల్లుగీత వృత్తిదారులకు తాడిచెట్టు పై హక్కు కల్పించే వృత్తి పన్ను పునరుద్ధరించాలని గౌడులకు వైన్స్ లలో 25%వాటా అమలు చేయాలని వీటి మీద ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించాలని కోరారు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

**-ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నిర్మాణానికి శ్రీకారం-సమసమాజ నిర్మాణం కోసం పోరాటాలు కొనసాగిస్తాం**

**- ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి-- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ మాదిగ**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా సాగిన ఉద్యమ ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, మత దురహంకారం, కుల వివక్షత, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం కొనసాగిస్తుందని ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు.శనివారం భూదాన్ పోచంపల్లి కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ విస్తృత స్థాయి సమావేశం మండల ఇన్‌చార్జ్ ఇటికల దేవేందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, దుబ్బ రామకృష్ణ, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాదిగ మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని, అణగారిన వర్గాల ఆర్థికాభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం ఉద్యమాలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎంఆర్పీఎస్ మరియు అనుబంధ విభాగాల కమిటీలు రద్దైన నేపథ్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను శక్తివంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులు, యువతను ఉద్యమంలోకి తీసుకువచ్చి బలమైన సామాజిక శక్తిగా తయారు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో-ఇంచార్జి పాముకుంట్ల బస్వయ్య, పట్టణ ఇంచార్జి పోతగల శ్రీను, యాకరి నర్సింగరావు, నల్ల చిన్న మల్లయ్య, ఎల్ల లింగస్వామి, కుక్క స్వామి, కరగల్ల కుమార్, చెరుకు వెంకటేష్, కొమ్ము లక్ష్మణ్, వంగూరి స్వామి, కొండమడుగు రవి, మీసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ఏర్పాటు కానున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్

**-సదుపాయాల కల్పనకు రూ. 11కోట్లు మంజూరు -జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు**



**మిర్యాలగూడ,ఆగష్టు 01,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైనా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రస్తుత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నారని అందులో ఆధునిక సౌకర్యాల కల్పన, డిజిటల్ క్లాసుల నిర్వహణను తీర్చి దిద్దెందుకు రూ.11కోట్ల రూపాయలు మంజూరయ్యయని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుశీందర్ రావు అన్నారు. శనివారం స్థానిక బకాల్వాడ జడ్పి ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన సందర్భం గా ఆయనవిలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటవుతు న్నాయనిఆయన మాట్లాడుతూ పబ్లిక్ స్కూల్స్ లో డిజిటల్ తరగతిగదులుంటాయని, ప్రత్యేక శిక్షణ పొందిన అధ్యాపకులుంటారని ఆయన తెలిపారు. వినూత్నంగా విద్యార్థులు టీచర్లుగా మారి బోధించేలా ప్రోత్సహించాలని సత్ఫలితాలు వచ్చా యన్నారు. దశలవారీగా విద్యార్థులతోనే బోధన చేయిస్తే విద్యా ప్రమాణాలు పెరుగు తాయని వంద శాతం ఫలితాలు సాధించ వచ్చన్నారు.నల్లగొండలో బాధ్యత చేపట్టిన 2 నె లల్లో వంద ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశానని, విద్యా వ్యవస్థ మెరుగుకై ప్రయత్నిస్తు న్నానన్నారు. తొలుత బకాల్వాడ పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన విధానాన్నిపరిశీలించారు. మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి డి.ధర్మానాయక్, ప్రధానోపాధ్యాయులు ఎ. కరుణాకర్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపుకు ప్రశస్త్ 2.0 అస్త్రం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు రూపొందించిన ప్రశస్త్ 2.0 యాప్ వినియోగంపై పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ప్రశస్త్ యాప్ ద్వారా విద్యార్థుల అసెస్మెంట్ నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పి. ప్రభాకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రశస్త్ 2.0 యాప్ వినియోగ విధానం, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు ప్రక్రియపై వివరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, రిసోర్స్ పర్సన్లు బోయ శ్రీనివాసులు, ఏళ్ల అశోక్ రెడ్డి, ఐఈఆర్పీ సుధామణి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ సొత్తుకు అడ్డుకట్టే లక్ష్యం.. స్క్రాప్ షాపులపై పోలీసుల నిఘా



**గరిడేపల్లి,ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** దొంగతనాల నియంత్రణలో భాగంగా గరిడేపల్లి మండల పరిధిలోని పలు పాత ఇనుప సామాను (స్క్రాప్) దుకాణాల ను గరిడేపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ గౌడ్ శనివారం ఆకస్మికం గా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా స్క్రాప్ షాపుల యజమాను లకు పలు కీలక సూచనలు చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానాస్పదంగా ఉన్న వస్తువులు,ముఖ్యంగా విద్యుత్ మోటార్లు,రాగి తీగలు (కాపర్ వైర్లు), ట్రాన్స్‌ఫార్మర్ సామగ్రి లేదా చోరీ సొత్తుగా భావించే ఇతర వస్తువులను కొనుగోలు చేయవద్దని ఎస్ఐ స్పష్టం చేశారు.ఎవరైనా వ్యక్తులు ఇలాంటి వస్తువులను విక్రయించేందుకు వస్తే వెంటనే గరిడేపల్లి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించి దొంగతనం చేసిన వస్తువులను కొనుగోలు చేసినట్లు తేలితే సంబంధిత షాపు యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాల నియంత్రణలో ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.ద

# చండూరు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటల వెంకన్న తల్లి దశదినకర్మలో పలువురి నివాళి



**చండూరు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న (కస్తాల) తల్లి దశదినకర్మ కార్యక్రమం శనివారం నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో నిర్వహించారు.ఈసందర్భంగా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకన్నను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మునుగోడు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,పాల్వాయి స్రవంతి,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,మునగాల నారాయణరావు,ఆదిరెడ్డి గుర్రం వెంకటరెడ్డి, చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,నలపరా సతీష్,ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

**- సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**నడిగూడెం, ఆగస్టు 1, ప్రజాజ్యోతి:** గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజలం దరూ సహకరించాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో 2026-2029 అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి ప్రతి మంగళవారం వారాంతపు కూరగాయల సంత ప్రారంభం కానుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, జీపీఓ కోటయ్య, నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, దున్నా వెంకటేశ్వర్లు, షేక్ జలీల్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణదారులందరూ ఈపీఎస్ రసీదుల పెండింగ్ పూర్తి చేయాలి

**- ఏవో ఋష్యేంద్రమణి**



**మిర్యాలగూడ, ఆగస్టు 01, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండల పరిధిలోని అన్ని రిటైలర్లు, హోల్‌సేల్ అవుట్‌లెట్లు, తమ వద్ద పెండింగ్‌లో ఉన్న ఇ -పాస్ స్టాక్ రశిదులను వెంటనే పూర్తి చేయాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ఎం. ఋష్యేంద్రమణి అన్నారు. మిర్యాలగూడ పట్టణం, మండలంలోని రిటైల్, హోల్ సేల్ ఎరువుల దుకాణాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పెండింగ్ ఇ పాస్ రశిదులను గుర్తించారు. ప్రతి స్టాక్ స్వీకరణ అనంతరం ఇ-పాస్ యంత్రంలో స్టాక్ రశిదులను ఎప్పటికప్పుడు నమోదు చేసి పూర్తి చేయడం తప్పని సరని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లు లేకుండా 100శాతం పూర్తి చేయాలన్నారు. తనిఖీల సమయంలో పెండింగ్‌లో ఉన్న ఇ-పాస్ రశీదులు గుర్తించినట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని మండలంలోని అన్ని రిటైలర్లు, హోల్‌సేల్ డీలర్లు వెంటనే తమ ఇ- పాస్ నమోదు వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న రశిదులు అన్ని పూర్తి చేయవలసిందిగా సూచించారు. ప్రతి రైతు ఫార్మర్స్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకో వాలన్నారు. రిజిస్ట్రీ చేయించని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీ లభించదని, ఎరువులు తీసుకోలేరన్నారు. అదేవిధంగా ఎల్ నీనో ప్రభావం కొనసాగుతున్నందున తక్కువ నీటితో పండే పంటలు రైతులు వేయాలన్నారు.ు

## బీజేపీ మండల జనరల్ సెక్రటరీగా ఉప్పునూతల నరసింహ ఎంపిక



**భూదాన్‌పోచంపల్లి, ఆగస్ట్01 : (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశంలో ఉప్పునూతల నరసింహను మండల జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నరసింహ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, పార్టీ అప్పగించే ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పల్లెకాడి బసవయ్య, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చెరుకు వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, గంజి బస్వలింగం, బోదాస్ మల్లేష్, ముద్దం హరీష్, బైరు వెంకటేష్, కేసారం కృష్ణారెడ్డి, మేకల చంద్రవాస్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ నందనవనమే లక్ష్యం...

# యుద్ధ ప్రాతిపదికన ఎస్ఎల్బీసీ పనులు

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు - రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**







**నల్లగొండ, ఆగస్టు1(ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం ద్వారా సాగునీరందించి, ప్రాంతాన్ని నందనవనంగా తీర్చిదిద్దడమే తన ఏకైక ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన నల్గొండ, తిప్పర్తి మండలాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సమక్ష సమావేశంలో పాల్గొని, స్థానికుల అర్జీలను స్వీకరించి సమస్యలను నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా పజ్జూరు-ఎర్రగండ్లగూడెం నడుమ రూ.30 కోట్ల వ్యయంతో 132 కెవి సబ్ స్టేషన్, పజ్జూరుకు 8 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల 10 గ్రామాల్లో విద్యుత్ కాంతులు విరబూయడమే కాకుండా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఉద్ఘాటించారు. తక్షణ నివారణ చర్యల్లో భాగంగా మరో రూ.3 కోట్ల అంచనా వ్యయంతో అదనపు సబ్ స్టేషన్, ఎర్రగడ్డల గూడెంలో సిసి రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ కోసం రూ20 లక్షలు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. సొంత ఇల్లు లేని నిరుపేదలందరికీ ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. పజ్జూరులో ఇప్పటికే 30 ఇళ్లు మంజూరయ్యాయని, మిగతా అర్హుల కోసం వెంటనే స్థల పరిశీలన చేపట్టి ఇళ్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. వెంకటాద్రిపాలెం, మామిడాల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అలాగే ఇండ్లూరు గ్రామంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇండ్లూరును మోడల్ భాగంగా తీర్చిదిద్దుతామని, ఈ గ్రామానికి 63 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని వెల్లడించారు. రవాణా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.13,000 కోట్ల భారీ వ్యయంతో 'హ్యామ్' రోడ్లు, మరో రూ.7,000 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల పనులను వేగవంతం చేశామని తెలిపారు. రాబోయే రెండుమూడు నెలల్లో ప్రతి మారుమూల గూడెంకూ బిటి రోడ్డు నిర్మించి, అనుసంధాన రహదారులను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. సుగమమైన రహదారుల వల్ల పరిశ్రమల స్థాపన, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగై ప్రాంతీయ వికాసం సాధ్యమవుతుందని వివరించారు. అనంతరం ఎర్రగడ్డలగూడెంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా పాలనలో సంక్షేమ ఫలాలు చివరి పౌరుడి వరకు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ జిల్లాలో ఇప్పటికే రూ.60 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని, అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం అందిస్తామని చెప్పారు. గతంలో సాంకేతిక లోపాలతో నిలిచిపోయిన ఎస్ఎల్ బి సి సొరంగ మార్గం పనులను, అమెరికా నుంచి అధునాతన బేరింగ్లను తెప్పించి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించామని తెలిపారు. 2028 ఆగస్టు నాటికి సొరంగ మార్గాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. ఇది పూర్తయితే ప్రపంచంలోనే అతిపొడవైన సొరంగ మార్గంగా సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికీ నల్గొండలోని 4 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరందించే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉందన్నారు. రైతాంగ సంక్షేమం కోసమే తన సొంత నిధులతో ఎంఆర్పి కాలువల పూడికతీత, పైపులైన్ పనులను పూర్తి చేశానని గుర్తుచేస్తూ. రైతు ఆనందంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుంది అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓశేఖర్ రెడ్డి, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మోహన్, ఈఈ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముందస్తు స్నేహితుల దినోత్సవం




**నూతనకల్, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఎల్లప్పుడూ స్నేహ భావంతో ఒకరితో ఒకరు కలిసిమెలిసి ఉండాలని మండల కేంద్రంలోని నాగార్జున ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాలలో కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ విద్యార్థులకు సూచించారు.. ఈ సందర్భంగా శనివారం ముందస్తు స్నేహితుల దినోత్సవాన్ని స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లను కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో స్నేహ భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. చిన్న తనం నుండే పిల్లలకు బంధాలు, బంధుత్వాల గురించి తెలియ చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటోందని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మొగుళ్ల వెంకటనారాయణ, బిక్కి రామన్న, మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధుసూదన్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, సునీత, ప్రియాంక, హేమలత, పావని, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయం.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**స్వాములవారి లింగోటంలో ఘనంగా గ్రామసభ యువత పెడదోవ పట్టకుండా డ్రగ్స్ నివారణకు ప్రత్యేక చర్యలు**

**- ప్రభుత్వ పథకాలు ప్రతీ అర్హుడికి చేరేలా చూడటమే లక్ష్యం- సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ**

**చౌటుప్పల్, ఆగస్ట్ 1 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణంలో శనివారం సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి, నీటి సంరక్షణ, మహిళా సాధికారత, గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ, శ్రీలత మాట్లాడారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, పంచాయతీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.సీఐ జి.మన్మధ కుమార్ మాట్లాడుతూ..... యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వాడాలని, సైబర్ మోసాల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్ఐ అజయ్ భార్గవ్ మాట్లాడుతూ




శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.సీడీఈడబ్ల్యూ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ గృహాలు, పెన్షన్లు సక్రమంగా అందిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామసభ అనంతరం ఓంకారేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, హైస్కూల్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాతరాజు ధనంజయ్, పంచాయతీ కార్యదర్శి కావ్య, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

**- ఆస్తులు, బంగారం అమ్ముకొని ప్రైవేటు వైద్యం చేయించుకుంటున్న బాధితులు**

**- కాంట్రాక్టర్ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**- సెప్టెంబర్ మొదటి వారంలోపు 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించకుంటే ధర్నా**

**- ఈఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్**

**చౌటుప్పల్, ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ లో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి కాంట్రాక్టర్‌తో నేరుగా మాట్లాడి పనుల్లో జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్లే పనులు నిలిచిపోయాయని కాంట్రాక్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు. స్పందించిన భాస్కర్.. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదలయ్యేలా స్థానిక ప్రజలతో కలిసి అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.అనంతరం భాస్కర్ మాట్లాడుతూ.. స్థానికంగా పూర్తిస్థాయి వైద్యం అందుబాటులో లేకపోవడంతో నిరుపేదలు అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చుల భారం తాళలేక తమకున్న కొద్దిపాటి భూములు, బంగారాన్ని సైతం అమ్ముకుని నిరుపేద కుటుంబాలు



రోడ్డున పడుతున్నారని వాపోయారు. ఈ 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తేనే చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల వైద్య కష్టాలు తీరతాయన్నారు.ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి సెప్టెంబర్ మొదటి వారంలోపు నిర్మాణ పనులను పూర్తి చేసి ఆసుపత్రిని ప్రారంభించాలని, లేనిపక్షంలో బాధిత ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని భాస్కర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈఎల్ వి ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు గుండగాని వెంకన్నకు ఘన సన్మానం

**మరిపెడ,ఆగస్టు1(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన గుండగాని వెంకన్నను శనివారం మూడో వార్డు కౌన్సిలర్ రాములు,నాలుగో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము కౌన్సిలర్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు వెంకన్నను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మెరుగు రాము, రాములు మాట్లాడుతూ..గుండగాని వెంకన్న ప్రజల విశ్వాసానికి అనుగుణంగా సేవలందించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మైనార్టీ నాయకుడు యాకుబ్ పాషా, బయ్య లింగయ్య,గుంటి రవి,భాషిత్ ఖాన్, వెంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెరటి తోటతో కుటుంబానికి పోషకాహారం ఖర్చుకు ఆదా




**గరిడేపల్లి,ఆగస్టు 01(ప్రజా జ్యోతి):**
గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతులు, గ్రామీణ మహిళలకు కిచెన్ గార్డెన్ (పెరటి తోటల) ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినులు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలాన్ని వినియోగించుకొని పెరటి తోటను ఏర్పాటు చేసుకుంటే తాజా,పోషక విలువలు అధికంగా ఉన్న, సురక్షితమైన కూరగాయలను ప్రతిరోజూ పొందవచ్చని తెలిపారు. దీంతో కుటుంబ పోషకాహారం మెరుగుపడటంతో పాటు కూరగాయల కొనుగోలు ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు. అనంతరం బెండకాయ విత్తనాల విత్తే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. నారు సిద్ధం చేసే విధానం,సరైన విత్తనాల దూరం, నీటి యాజమాన్యం,సేంద్రియ ఎరువుల వినియోగం,కలుపు నివారణ,సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే కిచెన్ గార్డెన్‌కు అవసరమైన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కేవీకే గడ్డిపల్లిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థినులు రితిక, స్నేహవల్లి, సుచరిత, అనూష, వినయశ్రీ, దివ్యతో పాటు గ్రామ రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల హామీలను విస్మరిస్తే తగిన గుణపాఠం తప్పదు..

**నూతన ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్**

**నెల్లికుదురు, ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):**



ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల హామీలను విస్మరించినట్లయితే ప్రభు త్వానికి తగిన గుణపాఠం తప్పదని నూతనంగా నియామక పత్రాన్ని అందుకున్న జిల్లా ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు వీరగాని మల్లేశం గౌడ్ హెచ్చరించారు. నా నియమాకానికి సహకరించిన జిల్లా ఫోరం అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీను లకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ, శనివారంమండల కేంద్రంలో విలేకరుల సమావేశం లోఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏండ్లు గడిచిన కమిటీల పేరుతో కాల కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హామీల పేరుతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు పరచక పోవడం అటు ప్రజలు, ఇటు ఉద్యమ కారులు గమనిస్తు న్నారని,ఇచ్చిన ఉద్యమ కారుల హామీలను నెరవేర్చ నట్లయితే ఉద్యమకారులు సంఘటితమై మరో ఉద్య మం చేపట్టవలసి వస్తుందని వస్తుందని ఆయన హెచ్చరిం చారు. నా మీద ఉన్న నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షు లుగా నియమించినందున ఉద్యమకారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెన్నం టూ ఉంటూ వారి సమస్య లను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కుమ్మరి కుంట్ల,మౌనేందర్. జిల్లా జాయింట్ సెక్రెటరీ చంద్రమౌ ళి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.